ప్రజాశక్తి
మంగళవారం 23 సెప్టెంబర్ 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో ఈ నెల 26, 27 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లా ,మండల స్థాయి అధికారులందరూ సమన్వయం చేసుకొని జిల్లా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనికలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. ప్రమాదం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి అక్కడ పరిస్థితులు పరిశీలించి, అధికారులు వరదలు ఎదుర్కొవడానికి సిద్ధంగావుండాలన్నారు. అవసరమైన చోట్ల బోట్లు, గజ ఈతగాళ్ళు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉండేలా ▶ 2లో

పొగాకు పంట రెట్టింపు లక్ష్యం

- వచ్చే ఐదేళ్ల విజన్‌ప్లాన్‌లో పొగాకుబోర్డు అంచనా
- ఇపుడున్న పంటకే ధరల్లేక సంక్షోభంలో రైతులు
- పలు పంటలనూ రెట్టింపు చేయాలన్నదే ఆశయం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

వచ్చే ఐదేళ్లలో పొగాకు పంటను రెట్టింపు చేయాలని వ్యవసాయశాఖ, పొగాకు బోర్డు నిర్ణయించాయి. ఇటీవల రూపొందించిన జిల్లా విజన్‌ప్లాన్‌లో ఇదే అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నాయి. వ్యవసాయశాఖ నివేదికల్లో పంటల స్థూల ఆదాయంలో పొగాకు పంట ద్వారానే ఇపుడు 43 శాతం వాటా ఉంది. ఈ నేపథ్యంలో పంట లక్ష్యాన్ని రెట్టింపు చేయాలని నిర్ణయించారు. ఇది సాధ్యమా? అన్నదే సంశయనంగాఉంది. ఎందుకంటే పొగాకు మార్కెట్‌లో పరిస్థితులు ఎలా ఉన్నాయో చూస్తున్నాం. రైతులకు గిట్టుబాటు ధరల్లేవు. మొత్తంగా మార్కెట్‌లో బర్లీ, వర్జీనియా పొగాకు రైతులు సంక్షోభంలో చిక్కుకున్నారు. ఇపుడు మార్కెట్‌లో ఏ పంటకూ గిట్టుబాటు ధరల్లేవు. ఏ పంట వేయాలో కూడా రైతులకే అంతుచిక్కడం లేదు. అమ్మడానికి నానా అవస్థలు పడుతున్నారు. రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థలను దించినా ఆశించిన ఫలితాలు రైతులకు దక్కడం లేదు.పొగాకు మార్కెట్‌ను పరిశీలిస్తే ఇదే తేటతెల్లమవుతోంది. మార్కెట్‌పై పూర్తి ఆధిపత్యం ప్రభుత్వానికి లేకపోవడమే ఇందుకు కారణం. మార్కెట్ శక్తులను ప్రైవేటు వ్యవస్థలకు వదిలేయడమే బలమైన కారణం. ఈ నేపథ్యంలో రానున్న ఐదేళ్ల విజన్‌ప్లాన్‌లో వ్యవసాయశాఖ నివేదించిన అంచనాలను చూస్తే ఏ విధంగానూ ఆచరణలో సాధ్యం ▶ 2లో

13 గంటల పనిదినాలపై కార్మికుల ఆగ్రహం

▶ 3లో

బాపట్ల సూర్యలంక బీచ్ ఫెస్టివల్ రద్దు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల సూర్యలంక బీచ్‌లో ఈ నెల 26, 27, 28 తేదీల్లో నిర్వహించాల్సిన బీచ్ ఫెస్టివల్‌ను రద్దు చేసినట్లు జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం కారణంగా ఈనెల 26, 27 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిన నేపథ్యంలో బీచ్‌ఫెస్టివల్‌ను రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇసుక దందాను అరికట్టాలని ధర్నా

▶ మెయిన్ 5లో

కలెక్టరేట్ ఎదుట నిరసన

- మౌలిక వసతులు కల్పించాలి
- కలెక్టర్‌కు జగనన్న కాలనీ వాసుల వినతి

నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు

ప్రజాశక్తి -బాపట్ల

సమస్యల పరిష్కరించాల్సిన అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకోవడంతో కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్యాడిసన్ పేట జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ జగనన్న కాలనీ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం మద్దతుతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు కాలనీవాసులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ,మున్సిపల్ కమిషనర్ ఆ కాలనీ తమ పరిధి లేదని చెప్పారు. దీంతో ఆగ్రహించిన కాలనీ వాసులు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య మాట్లాడుతూ ప్యాడి సన్ పేట జగనన్న కాలనీలో అంతర్గత రోడ్లు,వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఇక్కడ గత నాలుగేళ్ల నుంచి సుమారు 1000 కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు తెలిపారు.కాలనీ వాసులను ఏ వార్డు పరిధిలో చేర్చకుండా నివాసాలకు ఇంటి నెంబర్లు ఇవ్వలేదన్నారు. కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మాణం నోచుకోక, తాగునీరు,విద్యుత్ వీధి దీపాలు లేక ప్రభుత్వం ఇస్తున్న రేషన్ తీసుకోవాలన్నా ప్రజలు పడుతున్న ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అకాల వర్షాల కారణంగా రోడ్లపై వర్షపు నీరు నిలబడుతున్నట్లు తెలిపారు. ఆ నీటిలో విషపూరిత కీటకాలు,పాములు చేరుతున్నట్లు తెలిపారు. దీంతో పిల్లలు పాఠశాలలకు వెళ్ళటానికి వద్దులు, వికలాంగులు నడవడానికి నరకయాతన అనుభవించాల్సి వస్తుందన్నారు. అనేక పర్యాయాలు అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరిగి అర్జీలు ఇచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఈ కాలనీలోని గృహాలకు తక్షణమే డోర్ నెంబర్లు కేయించాలన్నారు. రేషన్ షాప్ అందులో ఏర్పాటు చేయాలి. అంతర్గత రోడ్లను మేరక చేయాలన్నారు. తాగునీరు సక్రమంగా ▶ 2లో

అధిఆకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడరాదు

- ట్యాంకర్లు దారి మళ్లితే బాధ్యులపై చర్యలు
- అధికారులు సమన్వయంతో పని చేయండి
- కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

తాగునీటి కోసం ప్రజలెవరూ ఇబ్బంది పడరాదని కలెక్టర్.పి.రాజాబాబు తెలిపారు. ఆ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకష్ణతో కలిసి జిల్లాలో తాగునీటి సరఫరా, భూగర్భ నీటిమట్టం, నీటి వనరులను పెంచేందుకు చేపట్టాల్సిన కట్టడాలపై ఆర్డబ్ల్యుఎస్, భూగర్భజల వనరులు, డ్వామా, పంచాయతీ, జిల్లా పరిషత్, ఇరిగేషన్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం సమీక్షించారు. జిల్లాలో తాగునీటి వనరులు, ప్రజలకు తాగునీరు ▶ 2లో

పొగాకు పంట రెట్టింపు లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కాదని పిస్తోంది. ఇటీవలే అధికారులు స్వర్ణాంధ్ర విజన్-2047తోపాటు జిల్లాలో ఐదేళ్లలో సాధించే ప్రగతిపైనా నివేదికలు తయారు చేశారు. వీటినే అభివృద్ధికి మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చెబుతోంది. వృద్ధి రేటుకు వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో సాధించిన ప్రగతినే ప్రామాణికంగా తీసుకుంటాం. మొన్న జరిగిన సమావేశం లోనూ సిఎం చంద్రబాబు వృద్ధిరేటు పెంచాలని పదేపదే కలెక్టర్లకు హితబోధ చేసిన సంగతి తెలిసిందే. అయితే జిల్లా విజన్‌ప్లాన్ దాదాపు అన్నిపంటల ఉత్పత్తులను పెంచడం ద్వారా ఆశాఖ ఆదాయం పెంచాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. గణాంకాలు బాగానే ఉన్నాయి. ఆచరణలో సాధ్యాసాధ్యాలు ,ఎదురయ్యే సవాళ్లను అధిగమించకుండా ఎలా అన్నదే ప్రశ్నగా ఉంది. 2024-25లో 1,19,532 టన్నుల పంట లక్ష్యంగా ఉండగా 2025-26లో 1,43,438 టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నారు. 2028-29 నాటికి దాన్ని 2,47,862 టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. హెక్టారుకు 1,838 కేజీలున్న పంట ఉత్పత్తిని కూడా 2,233 కేజీలకు పెంచాలని నిర్ణయించారు. వాస్తవానికి గతేడాది 165 మిలియన్ కిలోలు పొగాకు పంట లక్ష్యంగా నిర్ణయించారు. ఈఏడాది మార్కెట్ పరిస్థితులు ఆశాజనకంగా లేనందున ప్రస్తుత సీజన్‌కు 142 మిలియన్ కిలోలే పంట ఉత్పత్తి లక్ష్యం నిర్ణయించారు. విజన్‌ప్లాన్‌లో మాత్రం ఏటికేడు పొగాకు పంటను పెంచాలని నిర్ణయించారు. ఇలాంటి నివేదికలతో ఆదాయాలు, వృద్ధి రేట్లు, ప్రజల జీవనప్రమాణాలు పెంచుతామంటూ తయారు చేసే నివేదికలతో ఏం ప్రయోజనం అన్నది ఆలోచించాలి. రానున్న ఐదేళ్లలో అన్ని రకాల పంటల ఉత్పత్తులను రెట్టింపు చేయాలని నిర్ణయించారు. వ్యవసాయశాఖ పరంగా సాధించే పురోగతి ఇదేనంటూ నివేదికల్లో పేర్కొన్నారు. రైతులు ఏ పంట వేసినా గిట్టుబాటు ధరల్లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఏ పంట వేస్తే కొంటారో కూడా స్పష్టత లేదు. ఇప్పటి వరకూ వ్యవసాయశాఖ, పొగాకు బోర్డు, ఉద్యాన వనశాఖలు సంయుక్తంగా ఏ ప్రణాళికా తయారు చేసి రైతులకు ఇవ్వలేదు. సాంప్రదాయకంగా ఖరీఫ్,రబీలో వేసే పంటలే వేస్తున్నారు. కనీసం పండించే పంటలకైనా మంచి ధరలు ఇవ్వగలిగితే విజన్‌ప్లాన్‌లలో పెట్టినట్లుగా ఉత్పత్తిని రెట్టింపు చేయడానికి ఏ సమస్య ఉండదు. అయితే ఆచరణలో అలా కనిపించడం లేదు.ఏ పంటకూ గిట్టుబాటు ధరల్లేనపుడు పంట రెట్టింపు చేయాలనే ఆలోచనలో అధికారులున్నా రైతులు ఉంటారా?లేదా అనే విషయం ఆలోచించాలి.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No.30/2018
IN
O.S.No.57/2017

మాగులూరి ఏడుకొండలు .....డి.హెచ్.ఆర్

వర్సెస్

1.వేల్పుల నాగేంద్రం మరియు ఇతరులు..జె.డి.ఆర్స్

ప్రకటన.

To: జె.డి.ఆర్స్ 4 & 5

1.వేల్పుల అనూష
D/o లేటు ఆంజనేయులు **(జె.డి.ఆర్-4)**
2. వేల్పుల కోమలి D/o లేటు ఆంజనేయులు
(జె.డి.ఆర్-5)
ఇద్దరిది ఏల్చూరు గ్రామం, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా (పూర్వం)
ప్రస్తుతం బాపట్ల జిల్లా.

పై నంబరు అమలు పిటీషన్‌లో మీకు సి.పి.సి. ఆర్డరు-21రూల్-66 ప్రకారము మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై అమలు పిటిషన్ లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ అమలు పిటీషన్ ను తేది. 16-10-2025 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయము గాగానీ, వకీలు ద్వారాగానీ హాజరై పై అమలు పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పైఅమలు పిటిషన్‌ను మీపరోక్షమందు తీర్మానించ దరని తెలియ జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాదులు,
అద్దంకి

తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడరాదు

(మొదటిపేజీ తరువాయి)

సరఫరా చేస్తున్న తీరుపై ఆయన ఆరా తీశారు. పైపులైన్లు, ట్యాంకర్ల ద్వారా అందిస్తున్న వివరాలను ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ బాల శంకరరావు కలెక్టరుకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా తాగునీటి ట్యాంకర్ల గమనాన్ని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. భూగర్భ నీటిమట్టం పెంచేందుకు చేపట్టిన చర్యలను భూగర్భ నీటి వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్‌ఛార్జి) డి. వందనం వెల్లడించారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ నీటి మట్టాన్ని పెంచేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను డ్వామా పీడీ జోసఫ్ కుమార్ తెలియజేశారు. కలెక్టర్ స్పందిస్తూ తాగునీటి కోసం ప్రజలు రోడ్డు ఎక్కే పరిస్థితి రాకూడదన్నారు. నిర్దిష్ట ప్రాంతాలకు కాకుండా మంచినీటి ట్యాంకులు దారిమళ్లీ తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. బోర్లు వేసే విషయంలో భూగర్భ నీటి వనరుల శాఖ గుర్తించిన జియో కోఆర్డినేట్స్ తో సమన్వయం చేసుకోవాలని ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. నీళ్లు లేనిచోట బోర్లు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయరాదన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్య ఎదురైనా సంబంధిత శాఖల అధి కారుల దృష్టికి వెళ్లేలా ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో ఓ యాప్‌ను రూపొందించేలా చర్యలు తీసుకో వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ అంశాలకు సంబంధించి తాత్కాలిక ప్రాతి పదికన ఏర్పాటు చేస్తున్నట్లుగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన 24 గంటలూ పనిచేసేలా కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ అంశాలు, వర్షాలు, ఇతర విపత్తుల సమయంలో జిల్లా కేంద్రం నుంచి పరిస్థితిని పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశం చేసేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ బి.చిన ఓబులేసు, ఇరిగేషన్ ఎస్‌ఐ వరలక్ష్మి, ఏపీ సిపిడిసిఎల్ ఎస్‌ఇ కట్టా వెంకటేశ్వర్లు, డిపిఒ ఎం వెంకటేశ్వరరావు, జడ్‌పిసిఇఒ చిరంజీవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE:ONGOLE
EP No. 03/2022
OS No. 316/2018

Between
Ganikala Gurumurthy ... D.Hr
And
Vaka Shankar Reddy ...J.Dr

J.Dr తాలూకు జప్తు కాబడిన ఆస్తి పై పాసు కాబడిన ఉత్తర్వుల ప్రకారం వేలం జరుగవలసిన J.Dr తాలూకు స్థిరాస్తి వివరం.

Prakasam District- Ongole Sub Registration- Ongole Municipal Corporation-Ongole town- Annavarappadu - 6th ward- 3rd block- T.S No. 7- Plot No. 2- an extent of 579.5 sq feet or 64.38 sq yards or 54.08 sq meters- out of an extent of 1159 sq feet or 16 gadies 7 sq feet, RCC Building and vacant site, situated within the following boundaries.

East: site belongs to Bolla Malakondaiah
South: Road
West: site belongs to Ch. Venu
North: site belongs to K. Varaprasad Rao
DHR VALUE: 27,00,000/-
SRO VALUE: 27,00,000/-
AMIN VALUE: 27,25,000/-
వేలం వాయిదా **06-10-2025**
తదుపరి విచారణ వాయిదా **14-10-2025**

ఇట్లు
ఇనకొల్లు వెంకటేశ్వర్లు
చక్కాబాల చెన్నయ్య
న్యాయవాదులు, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No: 4/2025

Between
షేక్ హుజూతుల్లా .... వాది
మరియు
రుక్మిణి షాపింగ్ మాల్ రెప్ బై ఇట్స్ పార్ట్నర్
Rep by it's partner దామా ప్రియాంక మరియు ఇతరులు . ..... ప్రతివాదులు

To
D1) M/s రుక్మిణి షాపింగ్ మాల్ Rep by it's Partner దామా ప్రియాంక.
W/o భర్త దామా శ్రీకాంత్, డోర్ నెంబర్ 13- 11- 23/2, కొట్రా వారి వీధి,
దర్శి కాంపౌండ్ ,బాపట్ల ,బాపట్ల జిల్లా.
D2) దామా ప్రియాంక W/o దామ శ్రీకాంత్
డోర్ నెంబర్ 13- 11- 23/2, కొట్రావారివీధి,
దర్శి కాంపౌండ్, బాపట్ల, బాపట్ల జిల్లా.
D4) ఇప్పే మార్కండేయులు
S/o చలపతిరావు R/o డోర్ నెం.15-14-07,
RTC కాలనీ,4 వ లైన్,గుంటూరు.

పై తెలిపిన కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్న గాని, మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం తేది:07-10-2025న ఉదయం గం.10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని మీ ఏజెంట్ ద్వారా గానీ పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కొనవలెయను లేనిచో మీపరోక్షమున కేసు తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 26/2025
IN
OS No : 4/2025

Between
షేక్ హుజూతుల్లా .... వాది/పిటిషనర్
మరియు
రుక్మిణి షాపింగ్ మాల్ Rep by it's Partner
దామా ప్రియాంక మరియు ఇతరులు
...... ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To
R1) M/s రుక్మిణి షాపింగ్ మాల్ Rep by it's partner దామా ప్రియాంక.
W/o భర్త దామా శ్రీకాంత్, డోర్ నెంబర్ 13-11-23/2, కొట్రా వారి వీధి,
దర్శి కాంపౌండ్ ,బాపట్ల ,బాపట్ల జిల్లా.
R2) దామా ప్రియాంక
W/o దామ శ్రీకాంత్ డోర్ నెంబర్ 13- 11- 23/2, కొట్రా వారి వీధి,
దర్శి కాంపౌండ్, బాపట్ల, బాపట్ల జిల్లా.
R3) తల్లా లావణ్య W/o కిషోర్ కుమార్,
డోర్ నెంబర్1- 148,బొడ్డురాయి సెంటర్,
గోరంట్ల, గుంటూరు జిల్లా ,
R4) ఇప్పే మార్కండేయులు
S/o చలపతిరావు R/o డోర్ నెం.15-14-07,
RTC కాలనీ,4వ లైన్, గుంటూరు.

పైతెలిపిన కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్న గాని, మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం తేది:07-10-2025న ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని మీ ఏజెంట్ ద్వారా గానీ పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొన వలెయను లేనిచో మీ పరోక్షమున కేసు తీర్మానించ బడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

కలెక్టరేట్ ఎదుట నిరసన

(మొదటివపేజీ తరువాయి)

అందించాలన్నారు. వీధి దీపాలు తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. పై సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కనీసం బాపట్ల ఎమ్మెల్యే అయినా స్పందించి ప్రజల ఇబ్బందులను గమనించి పరిష్కారం చూపాలన్నారు. కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. లేని పక్షంలో జగనన్న కాలనీవాసులను ఐక్యం చేసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం అయ్యే వరకూ పోరాటాలు నిర్వహిస్తామని గంగయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల నాయకులు కె. శరత్ జగనన్న కాలనీ అభివద్ధి కమిటీ సభ్యులు శ్రీను,నాని, లోకేష్, భాగ్యలక్ష్మి, లలిత కుమారి,సల్మా సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలన్నారు. వరదల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పనిచేయాలన్నారు. ప్రతి రోజు వీక్షణ సమావేశం ద్వారా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నటు ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాలు ద్వారా తమ సమస్యలను విన్నవించారు. తన పరిధిలోని అర్జీలకు జేసీ అక్కడిక్కడే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలనకు, మరి కొన్నిటిని విచారణకు ఆదేశిస్తూ సంబంధిత శాఖల అధికారులకు పంపారు. అధికారులు ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అర్జీలను గడువులోపు పరిష్కరించాలన్నారు. పరిష్క రించిన తదుపరి సంబంధిత అర్జీదారులకు లిఖిత పూర్వకంగా లేఖ పంపాలన్నారు. అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీ పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఉప కలెక్టర్ ఎస్ లవన్న, డిపిఒ ప్రభాకర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 341/2020

సూరెకల్లు కోటిరయ్య .. వాది
వర్సస్
ఇల్లూరి చెంచిరెడ్డి చనిపోతే ఆయన
వారసులు ఇల్లూరి అంకమ్మ వగైరాలు ..ప్రతివాదులు

To

2వ ప్రతివాది (భార్య)
ఇల్లూరి అంకమ్మ భర్త లేట్ చెంచిరెడ్డి,
హిందూ, వ్యవసాయం, వయస్సు సుమారు
70 సం.లు, నివాసం క్రిష్టంశెట్టిపల్లె గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఏపీ స్టేట్.

3వ ప్రతివాది (కుమార్తె)
యనుముల వరలక్ష్మి భర్త అంకిరెడ్డి
తండ్రి ఇల్లూరి చెంచిరెడ్డి(లేట్), హిందూ,
గృహిణి, వయస్సు సుమారు 50 సం.లు,
నివాసం రామాపురం గ్రామం,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా, ఏపీ స్టేట్.

4వ ప్రతివాది
పుష్పలత భర్త వెంకట రెడ్డి, హిందూ, గృహిణి,
వయస్సు సుమారు 46 సం.లు, నివాసం
వరలక్ష్మీపురం గ్రామం, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా, ఏపీ స్టేట్.

5వ ప్రతివాది
ఇల్లూరి వెంకటేశ్వరరెడ్డి తండ్రి లేట్ ఇల్లూరి
చెంచి రెడ్డి, హిందూ, వయస్సు సుమారు
40 సం.లు, వ్యవసాయం, నివాసం క్రిష్టంశెట్టిపల్లె
గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా,
ఏపీ స్టేట్.

పై నెంబర్ దావాలోని వాది మీ వగైరాలపై దావా ప్లయింటు పరిహారం కోరుతూ దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 24-09-2025 వ తేదీ యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 24-09-2025

ఇట్లు
శ్రీ బి.డి గిరి
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.
వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

నోటీసు

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No :217/2019

Between :
వల్లెపు ఎలియాస్ పల్లపు రాజేశ్వరి .....వాది
మరియు
నల్లమోలు సీత వగైరాలు ......,ప్రతివాదులు

To
1.గుడిపల్లి అనురాధ W/o శ్రీనివాసరావు
R/o నాంచారమ్మ చెట్టు ప్రక్కన, శ్రీరాంనగర్,
వైకుంతపురం, చీరాల టౌన్, బాపట్ల జిల్లా.
చీరాల డి.ఎం.సి
(5వ రెస్పాండెంట్)
2. నల్లమోలు నాగమణి W/o లేటు వెంకట్రావు
R/o Door No: 1-29-26, నాంచారమ్మ చెట్టు
ప్రక్కన, శ్రీరాంనగర్, వైకుంతపురం, చీరాల టౌన్,
బాపట్ల జిల్లా, చీరాల డి.ఎం.సి **(6వ రెస్పాండెంట్)**

పై నంబరు దావాను వాది దావా పరిహారమును పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2వ ప్రతివాదిగా చూపబడిన నల్లమోలు వెంకట్రావు దావా పెండింగులో ఉండగా చనిపోయినందున అందు అతనిని భార్య అయిన 6వ రెస్పాండెంటుగా I.A No: 2121/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి ప్రకారం చనిపోయిన 2వ ప్రతివాదికి వారసురాలిగా చేర్చమని దాఖలు కాబడిన ఈనెంబరు పిటిషనులో 6వ రెస్పాండెంట్‌గా చూపబడిన మీకు, ఈనంబరు పిటీషనులో 5వ రెస్పాంటెంట్‌గా చూపబడిన మీకు, అటులనే I.A No: 2120 /2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి.పి.సి ప్రకారం చనిపోయిన రెండవ ప్రతివాదికి వారసులను ఈదావాలో పార్టీలుగా చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్ - ఎసైడ్ చేయమని కోరుతూ వాది దాఖలు చేసిన ఈ పిటిషను లో 5,6 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు,మరియు I.A No: 2119/2024 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్- ఎ సైడ్ చేయమను కోరుచూ దాఖలు చేయవలసిన పిటిషన్ గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన ఈ నెంబర్ పిటిషనులోను 5,6 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, అటులనే సదరు దావాలో 1వ ప్రతివాదిగా చూపబడిన నల్లమోలు సీత దావా పెండింగులో ఉండగా చనిపోయినందున అందు ఆమె కుమార్తె అయిన 5వ రెస్పాండెంటు అయిన మిమ్ములను I.A.No: 2118/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి ప్రకారం వారసులుగా చేర్చమని కోరుచూ దాఖలు చేసిన పిటిషను లో అటులనే I.A.No:2117/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి.పి సి ప్రకారం చనిపోయిన ఒకటవ ప్రతివాదికి వారసులను చేర్చుటలో జరిగిన జాప్యం గురించి ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్ -ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటిషన్‌లో 5 వ రెస్పాండెంట్ గా చూపబడిన మీరు, మరియు I.A No:2116/2024 నంబరు న సెక్షన్ 5 లిమిటేషన్ యాక్టివ్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్ ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటిషను లో జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన ఈ నెంబరు పిటిషనులో 5 వ రెస్పాండెంట్‌గా చూపబడిన మీరు, ఈ విషయమై మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చిఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల23-09-2025 వ తేది ఉదయం 10.30ని.లకు వాయిదా వేసి యున్నందున పైకోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీఆక్షేపణలు తెలుప వలయును. లేనియెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయ డమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి ఇట్లు
తేది : 21.9.2025 **బి.రూపేష్**
వాది తరపు అడ్వకేట్,
అద్దంకి టౌన్,
బాపట్ల జిల్లా.
సెల్ నెం 98481 67996

దామచర్ల ఆంజనేయులుకు ఘన నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

మాజీమంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మెన్ దామచర్ల సత్యనారాయణ తూర్పునాయుడుపాలెంలో దామచర్ల ఆంజనేయులు, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ నీతి, నిజాయితీలకు నిలువెత్తు నిదర్శనం దామచర్ల ఆంజనేయులు అని కొనియాడారు. దామచర్ల ఆంజనేయులు పార్టీకి, ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కొండపి నియోజకవర్గ అభివృద్ధిపై చెరగని ముద్ర వేశారన్నారు. ఈ సందర్భంగా భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, పోకూరి రవీంద్రబాబు, టంగుటూరు మాజీ సర్పంచి బెల్లం జయంత్‌బాబు, సొసైటీ అధ్యక్షులు మక్కెన హరిబాబు, తూర్పునాయుడుపాలెం సర్పంచి తల్లపనేని రవికుమార్, ఉపసర్పంచి డాలు వెంకటరావు, టిడిపి సీనియర్ నాయకులు మక్కెన వెంకటరావు, ఈదర ప్రభాకరరావు, రామాగోపి, కాకుమాని శ్రీకాంత్, దామచర్ల బసవయ్య, దాసరి వినోద్ పాల్గొన్నారు.

శింగరాయకొండలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

దామచర్ల ఆంజనేయులుకి నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి

జరుగుమల్లిలో..

జరుగుమల్లి మండలంలోని కామేపల్లిలో స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు, ఎన్టీఆర్ విగ్రహాలకు కామేపల్లి మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి టిడిపి మండల అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, మల్లెల హరిబాబు, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, రావి నాగేశ్వరరావు, దగ్గుమాటి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కొండపి: కొండపిలోని ఆర్టీసి బస్టాండ్ దగ్గర ఉన్న దామచర్ల ఆంజనేయులు, ఎన్టీఆర్ విగ్రహాలకు మాజీ ఏఎంసీ చైర్మన్ జి.రామయ్య చౌదరి, టీడీపీ మండలాధ్యక్షుడు వీరబోగ వసంతరాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి.రామయ్యచౌదరి మట్లాడుతూ కొండపి నియోజకవర్గ అభివృద్ధికి దామచర్ల ఆంజనేయులు కృషి మరువలేనిదన్నారు. చీకటిలో మగ్గుతున్న నియోజకవర్గానికి అభివృద్ధి రూపురేఖలు తెచ్చింది పెద్దాయనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, చోడవరం, కొండపి సొసైటీ అధ్యక్షులు కాలేషా, నన్నూరి సుబ్బరామయ్య, బి.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ : కందుకూరు రోడ్డులోని ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు టీడీపీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మించల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి ముళ్లపూడి సత్యనారాయణ, కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, కూనపురెడ్డి వెంకటసుబ్బారావు, చీమకుర్తి కృష్ణ, గాలి హరిబాబు, గనీపినేని రవిచౌదరి, నర్ర రాంబాబు, చిగురుపాటి శేషగిరి, కనిగిరి వెంకటేశ్వర్లు, బాయిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు. బింగినపల్లి సెంటర్లోని దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి టిడిపి నాయకులు సన్నెబోయిన మాలకొండయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నివాళులర్పిస్తున్న దామచర్ల సత్య, టిడిపి నాయకులు

పొన్నలూరు: పొన్నలూరులో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు హయాంలో మండలంలో, నియోజవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, గుమ్మల్ల వెంకట్రావు, మన్యం రమణయ్య, దాసరి కృష్ణారావు, మోరుబోయిన మాల్యాద్రి పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

లక్ష్మీ నారాయణ

భార్య చికెన్ వండలేదని మనస్థాపానికి గురై యువకుడు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యర్రగొండపాలెం మండలంలోని గోళ్లవిడిపి గ్రామానికి చెందిన ఇళ్ల లక్ష్మీనారాయణ(25) పొలానికి వెళ్లి ఎవరు లేని సమయంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. 'రోజూ పచ్చడన్నం పెడతావ్' అంటూ లక్ష్మీనారాయణకు, ఆయన భార్యకు మధ్య ఘర్షణ జరిగింది. ఆదివారం కావడంతో లక్ష్మీనారాయణ చికెన్ వండలేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చౌడయ్య సోమవారం తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అరుణాబాయి మృతదేహం

అక్క, తమ్ముడు మధ్య గొడవలో మనస్తాపానికి గురైన అక్క ఎం.అరుణాబాయి(16) పొలానికి వెళ్లి ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మండలంలోని అటవీ ప్రాంతమైన పాలుట్ల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎం.అరుణాబాయి గ్రామంలో ఓ బావి దగ్గర నుంచి ప్రతిరోజూ నీళ్లు తెచ్చుకునేవారు. సోమవారం అక్క తమ్ముడిని 'బావి దగ్గరికి వెళ్లి నీళ్లు తీసుకొని రా' అని చెప్పడంతో తమ్ముడు వినకపోవడంతో మనస్థాపానికి గురై పొలాల్లోకి వెళ్లి ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చౌడయ్య తెలిపారు.

నిందితుడిని అరెస్టు చేయాలని నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరంకు చెందిన చీమలదిన్నె వెంకటేశ్వర్లు భార్య గురవమ్మపై హత్యాయత్నానికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన కె.ప్రకాశంను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం కనిగిరి పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో బాధితురాలితో కలిసి మహిళా సంఘం నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. పోలీస్ స్టేషన్లో బైఠాయించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడి జరిగి 45 రోజులైనా నిందితున్ని అదుపులోకి తీసుకోవడంలో పోలీసులు నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని కోరుతూ నినాదాలు చేశారు. ఐద్వా, ప్రజా సంఘాల ఐక్యవేదిక కనిగిరి పట్టణ కార్యదర్శి పీసీ కేశవరావులు పోలీసులను నిలదీశారు. ఈ క్రమంలో కొద్దిపాటి ఘర్షణ వాతావరణం నెలకొంది. బాధితురాలు గురవమ్మ వద్ద13 సవర్ల బంగారం, 10 లక్షల నగదు నమ్మించి తీసుకొని ఆపై తిరిగి ఇవ్వమన్నందుకు దాడికి పాల్పడటం, హత్యాయత్నానికి ప్రయత్నించడం దుర్మార్గమని, ఐద్వా నాయకులు లక్ష్మీ ప్రసన్న, ప్రజా సంఘాల ఐక్యవేదిక పట్టణ కన్వీనర్ కేశవరావులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్ లు చర్చలు జరిపి నిందితుడిని వారం రోజుల్లో అదుపులోకి తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఐద్వా నాయకులు షమీల, బి.ఆదిలక్ష్మి, ఎస్కే లాల్ బి, ఎలిశమ్మ, వెంకటమ్మ, రూపియ, రత్తమ్మ, రవణమ్మ, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పి.నరేంద్ర, ఆరు ఏడుకొండలు, వి.చెన్నకేశవులు, ఎస్కే టోపీవలి, యు.పిచ్చయ్య, వి.కాశయ్య, ఎలీషా, ప్రసాద్, అడివయ్య, చంటి, వలి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ ఎదుట బైటాయించిన నేతలు

క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఎక్కిస్తున్న ఎస్ఐ

బైక్‌ను ఢీకొన్న లారీ.. ఇద్దరు మృతి

ప్రజాశక్తి-టంగుటూరు : వెనుక నుంచి వస్తున్న లారీ బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన తూర్పునాయుడుపాలెం ప్లైఓవరు వద్ద జరిగింది. ఎస్ఐ వి.నాగమల్లీశ్వరరావు కథనం మేరకు.. పుల్లారెడ్డిపాలెంకు చెందిన బొడ్డు వెంకటేశ్వరు (53), వెంకటాయపాలెం గ్రామానికి చెందిన చొప్పర శీను (40) ఇద్దరు మోటార్ సైకిల్‌పై ఒంగోలు వెళుతున్నారు. వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. సిఐ హాజరత్తయ్య, ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్‌లో ఒంగోలులోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బొడ్డు వెంకటేశ్వర్లు, చొప్పర శ్రీను మృతి చెందారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నేతలు

13 గంటల పనిదినాలపై కార్మికుల ఆగ్రహం

సిఐటియు ఆధ్వర్యంలో ఒంగోలులో నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులపై 13 గంటల పని విధానం అమలు చేయాలని ప్రయత్నించడం పట్ల సిఐటియు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సిఐటియు ఒంగోలు నగర సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అద్దంకి బస్టాండ్, మిత్ర ఆటోస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి సిఐటియు నగర నాయకుడు జి.రమేష్ అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులు, కార్మికుల పనివేళలను 8 గంటల నుండి 13 గంటలకు పెంచడం అత్యంత దుర్మార్గం అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ కొత్త చట్టం ఉద్యోగులు, కార్మికుల హక్కులు అణచివేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి.శ్రీనివాసులు, పి.కల్పన, నగర నాయకులు టి.మహేష్, తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, ఎస్.డి.హుస్సేన్, సిహెచ్.రాంబాబు, ఎన్.వీరాస్వామి, మున్సిపాలిటీ నాయకులు కే.శ్రీనివాసరావు, టి.విజయమ్మ, జి.నరసింహ, కే.గోపి, ఆర్.రాముడు, కె.మోహనరావు, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు సిహెచ్. చిరంజీవి, ఎస్.కే.భాష, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వి.వెంకట్రావు, సుధాకర్, కొండయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు డి.వి.రావు, సుజాత, ఆనంద్, పెన్షనర్స్ యూనియన్ నాయకులు జి శేషయ్య, సి హెచ్ సుబ్బారావు, పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గురజాడకు నివాళులర్పిస్తున్న జెవివి నాయకులు

విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలి

జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురజాడ జయంతి కార్యక్రమం నిర్వహించారు .ముందుగా గురజాడ చిత్రపటానికి తెలుగు అధ్యాపకులు రవీంద్ర పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గురజాడ అప్పారావు ఆ రోజు ఉన్న సమాజంలో మూఢాచారాలకు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడారని, వితంతు వివాహాలను ప్రోత్సహించారని ఆయన అన్నారు. లింగ వివక్షను వ్యతిరేకించారని, ఆడపిల్లలు చదువుకోవడం వలన సమాజంలో మార్పు వస్తుందని ఆయన భావించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణా రెడ్డి అధ్యాపకులు సురేష్, ఖాసిం పీరా, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు బషీర, జైనాభి, మహిబూన్ పాల్గొన్నారు.

బైకు అదుపుతప్పి మహిళ మృతి

ప్రజాశక్తి-పొన్నలూరు : మండలంలోని వెంకుపాలెం గ్రామం సమీపంలో సోమవారం బైక్ అదుపుతప్పి ఖాసంబి(53) మహిళ మృతి చెందారు. కనిగిరి టకారిపాలెం చెందిన ఖాశింబి తన కుమారుడు నాయబ్ రసూల్‌తో కలిసి ఒక వేడుకకు కోసం కందుకూరు మోటార్ సైకిల్‌పై బయలుదేరారు. వెంకుపాలెం సమీపంలో బైక్ అదుపుతప్పి కింద పడగా ఖాసింబికి గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడ్డ నాయబ్ రసూల్ కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పొదిలి శ్రీనివాసులు(29) అక్కడికక్కడే మృతి చెందారు. గోట్లగట్టులో తన నివాసం నుంచి పొలానికి మోటార్ సైకిల్‌పై పొదిలి శ్రీనివాసులు వెళుతుండగా కంభం వైపు వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొని కిందపడి అక్కడికక్కడే మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యులు బంధువులు సంఘటన స్థలం చేరుకొని విలపించారు. ఏఎస్ఐ ముల్ల మొహిముద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

13 గంటల పనిదినాలపై నిరసన

బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో కార్మికుల నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌తో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని సిఐటియు నాయకులు కె శరత్ అన్నారు. కార్మికులకు నష్టం కలిగించే పది గంటల పని వేళలు రద్దు చేసి 8గంటల పని కల్పించాలని కోరుతూ స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. శరత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు అమ్ముతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. రోజుకు గరిష్టంగా 10 గంటల పని చేయ్యెచ్చనే విధంగా కార్మిక చట్టాలను తయారు చేసి కార్మికులపై అదనపు పని భారం మోపుతున్నారని అన్నారు. కార్మిక చట్టాల సవరణ తిప్పి కొట్టే విధంగా ఐక్య పోరాటాలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ లక్ష్మణ, అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు సీత, పద్మ, నన్నిబీ, హేమ, మున్సిపల్ ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు నాని, రాజేష్ పాల్గొన్నారు.

అద్దంకి : రాష్ట్ర ప్రభుత్వం 8గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ శాసన సభలో పెట్టిన బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు కన్వీనర్ తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలు రద్దు చేసి 4లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులను బానిసలుగా చేసేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉసురుపాటి శామ్యూల్, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు దాసరి వీరయ్య, జ్యోతి వెంకటరావు, దాసరి అలివేలమ్మ, కృష్ణ, సుబ్బారావు, సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

చీరాల : కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తీసుకువచ్చేందుకే ప్రభుత్వాలు పని గంటల పెంపు విధానాన్ని అవలంబిస్తూ కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం వసంతరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలను పెంచే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. స్థానిక గడియార స్తంభం వద్ద జరిగిన నిరసనలో ఆయనతోపాటు సిఐటియు నాయకులు ఎన్ బాబురావు మాట్లాడారు. 9 గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచేందుకు శాసన మండలిలో బిల్లు ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేందుకే ఈ చర్య దోహదపడుతుందని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచడంలో ప్రభుత్వం వెనుకంజ వేస్తోందని అన్నారు. మోడీ బాటలోనే ఎపి కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆరోపించారు. ఒక శాతం సంపన్నుల చేతిలో 40 శాతం సంపద కేంద్రీకృతం అవుతున్నా వారిపై పన్నులు వేయకుండా కార్మికులపై భారాలు మోపుతున్నారని అన్నారు. అమెరికా, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో పని గంటలు తగ్గిస్తుంటే, భారత్‌లో మాత్రం కార్మికులు పోరాడి సాధించిన 8 గంటల పరిమితిని రద్దు చేయడానికి ప్రయత్నించడం అన్యాయమని అన్నారు. పని గంటల పెంపు బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి సుధాకర్, బోయిన పోతురాజు, పి కాలేషా, జి ఇమ్మానియేలు, ఎన్ రాజు, సిహెచ్ వీరస్వామి, బడుగు కుమారి, రతన్ రాజు, సిహెచ్ భాస్కర్ పాల్గొన్నారు.

చీరాలలో మాట్లాడుతున్న ఎం వసంతరావు

అద్దంకిలో మాట్లాడుతున్న తంగిరాల వెంకటేశ్వర్లు

సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

భట్టిప్రోలు మండలానికి చెందిన 11మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య చికిత్సల నిమిత్తం బిల్లులను శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సిఫార్సు మేరకు రు.3.84 లక్షలు సీఎం సహాయ నిధిని మంజూరైనది. ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులను సోమవారం అందజేశారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఎన్సిసి ప్రారంభిస్తున్న దృశ్యం

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఎన్‌సిసి ప్రారంభం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ కేడెట్ దళం (ఎన్‌సిసి) యూనిట్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కల్నల్ ఉదయ్ కుమార్, లెఫ్టినెంట్ కల్నల్ మహేష్ హాజరై ఎన్సిసి యూనిట్‌ను అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె సుభాష్ చంద్రబోస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె శివప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బత్తుల హనుమంతరావు

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

సిఐటియు మండల మహా సభ జ్యోత్స అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ మహాసభలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహా సభలో అంగన్‌వాడీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి రూ.26వేల జీతం ఇవ్వాలని, ఆషా కార్యకర్తలకు రూ.26వేలు ఇవ్వాలని, విఆర్ఎలను 3వ ఉద్యోగులుగా గుర్తించి రూ.26వేలు ఇవ్వాలని, భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం దగ్గర ఉన్న నిధులు సంక్షేమం కోసం వినియోగించాలని తీర్మానించారు. మహా సభలో సిఐటియు నాయకులు బత్తుల హనుమంతరావు, దారా బాబురావు, కరీముల్లా, అశోక్, రేవతి, మేరీ పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులను సోమవారం నుండి జరుగు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో భాగంగా ఇంటర్‌షిప్ సంబంధించిన పుస్తకాలను హెచ్‌ఎం పి గంగాధర్ అందజేశారు. మూడు ట్రేడ్లకు సంబంధించిన విద్యార్థులను పట్టణంలోని పలు షాపుల్లో ఏర్పాటు చేసి ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం ప్రారంభించారు.

సిఐటియు జిల్లా మహాసభల ప్రచారం

కార్మికులతో మాట్లాడుతున్న సిహెచ్ మణిలాల్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సిఐటియు జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 27న రేపల్లెలో జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభకు కార్మికులు తరలిరావాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ కోరారు. కార్మికుల పని ప్రదేశాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని బోట్లవారిపాలెం, కావూరు, చెరుకుపల్లి, కనగాల గ్రామాల్లో కార్మికులను కలిసి మాట్లాడారు. ఈనెల 27, 28 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు జరుగుతున్నట్లు తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం లక్ష్యంగా జరుగుతున్న మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. ఉచిత బస్సు పథకంతో నష్టపోతున్న ఆటో కార్మికులకు ఏడాదికి రూ.30వేలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండలం కార్యదర్శి ఎ నారాయణరెడ్డి, వి విజయ్ కుమార్, దుర్గారావు, కె రమేష్ పాల్గొన్నారు.

కొల్లూరు : సిఐటియు జిల్లా మహాసభలు రేపల్లెలో 27, 28వ తేదీల్లో జరుగుతున్నట్లు సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు తెలిపారు. తొలిరోజు 27న భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు తరలిరావాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సురేష్, శ్రీను, సుబ్బారావు, చెంచారావు, మనీ, సరోజిని, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

కొల్లూరులో మాట్లాడుతున్న బొనిగల సుబ్బారావు

విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

ప్రజాశక్తి - చీరాల

చదువు, కళలు, క్రీడల్లో ప్రతిభ చూపినవారికి గుర్తింపు తప్పనిసరని, ఆ గుర్తింపునే పురస్కారాల రూపంలో అందజేస్తున్నట్లు లూథరన్ కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అన్నారు. కళాశాల స్థాపకులు పుల్లగూర జయరావు, సలగల ఇశ్రాయేలు మోమెరియల్ స్ఫూర్తిగా నగదు పురస్కారాలు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ విద్యాసాగర్, ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. లూథరన్ చర్చ్ సంఘ కాపరి పిల్లి దేవదాసు వాక్య పరిచర్య అందించారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో ఎంపిసిలో ఐశ్వర్య, టి దాసు, సిఇసిలో ఎల్ రాజేష్, నల్లిబొయిన అయ్యప్ప ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో రిటైడ్ పిడి డి విద్యాసాగర్, కెఎం నవరత్న కుమారి, అధ్యాపక సిబ్బంది మంజుల, సుమ, చినపాప, షీలా, రవిచంద్ర, గాస్పర్, అధ్యాపకేతర సిబ్బంది వినీల, నీలిమ, జార్జ్ విన్సెంట్, జ్యోతి, అక్తరున్నిసా పాల్గొన్నారు.

పురస్కరాలు అందజేస్తున్న పిల్లి దేవదాసు

మాట్లాడుతున్న వీరారెడ్డి

విజ్ఞాన తరగతులతో చైతన్యం

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని స్వర్ణ ఉన్నత పాఠశాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక, యుటిఎఫ్ ఆధ్వర్యంలో రెండు రోజులు విజ్ఞాన తరగతులు నిర్వహించారు. నేర్చుకుందాం, ఆడుకుందాం, పాడుకుందాం, విజ్ఞానం వినోదం కార్యక్రమం రెండో రోజు సోమవారం ఉత్సాహంగా జరిగింది. విద్యార్థులు లెక్కల్లో సులభ పద్ధతులను ఎలా నేర్చుకోవాలో ఉపాధ్యాయులు గుమ్మా శ్రీనివాసరావు నేర్పించారు. ఈ సమాజం నడక సూత్రాలను, సమాజ గమనాన్ని ఎలా అర్థం చేసుకోవాలో, మంచి చెడులు ఎలా విశ్లేషించాలో, సమాజం మొత్తం రిజిస్టర్‌గా కొన్ని సూత్రాలపై నడుస్తుందని యుటిఎఫ్ ప్రకాశం జిల్లా నాయకులు ఒవి వీరారెడ్డి వివరించారు. అనంతరం చార్లీ చాప్లిన్ నటించిన యాంత్రికరణ ఏ రకంగా నిరుద్యోగాన్ని పెంచుతుందో, దాని పర్యవసానాలు వివరించే చలన చిత్రాన్ని ప్రదర్శించారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎన్ బాబురావు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలు, నూతన విద్యా విధానం వివరించారు. అనంతరం విశాఖ ఉక్కు చరిత్రపై తులసి చంద్ వీడియోలు ప్రదర్శించారు. విశాఖ ఉక్కును కాపాడుకోవాలని, ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని, పూర్వీకులు చేసిన త్యాగాన్ని సంరక్షించుకోవాలనే సందేశాన్ని వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలు తెలుసుకోవాలని సూచించారు. సైన్సు పాఠ్యాంశాలు తెలుసుకోడం ద్వారా మూఢ విస్వాలపై అవగాహన పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు భవనం శ్రీనివాసరెడ్డి, జెవివి రాష్ట్ర నాయకులు కుర్ర రామారావు, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి కొండయ్య, ఏడుకొండలు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సుబ్బారావు, హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
మంగళవారం 23 సెప్టెంబర్ 2025

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసిన వారందరికీ

అంగన్‌వాడీ నాయకుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) 11వ రాష్ట్ర మహాసభల విజయానికి సహకరించిన వారందదరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నాయకులు ప్రకటించారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు యం. రమేష్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై. సత్యవతి, ఈదర అన్నపూర్ణ, జిల్లా కోశాధికారి కెవి. సుబ్బమ్మ, కార్యదర్శి ఎన్. ధనలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, కార్యదర్శులు జి. శ్రీనివాసులు, పి. కల్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభ తీర్మానాలు వారు వెల్లడించారు.ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేస్తున్న ఎఫ్.ఆర్.ఎస్. యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్‌లో కేంద్ర మంత్రుల నివాసాల వద్ద ఆందోళన నిర్వహించాలి.అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలి. ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో తప్పనిసరిగా చేర్చేలా చట్టం చేయాలి.వేతనంతో కూడిన మెడికల్ లీవ్, మే నెలలో పూర్తి వేతన సెలవులు ఇవ్వాలి.పిల్లలకు సాయంత్రం స్నాక్స్ అందించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన యూనిఫాం అమలు చేసి, 5జి ఫోన్లు ఇవ్వాలని తీర్మానాలు సభ ఏకగ్రీవంగా అమోదించిందన్నారు. మహాసభలకు హాజరైన అఖిల భారత అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎఆర్. సింధు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, ఉపాధ్యక్షుడు వి. ఉమా మహేశ్వరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎన్.ఉదయిని, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి, ఎపి మున్సిపల్ వర్కర్స్,ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె. ఉమామహేశ్వరావు, ఎపి ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ధనలక్ష్మి,ఎపి మధ్యాహ్నా భోజనపథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి బి. రఘురామ్,ఆల్ ఫెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి. శేషయ్యకు నాయకులు అభినందనలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కలెక్టరేట్ వద్ద విఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

విఆర్‌ఎలను రెగ్యులర్ చేసి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు వివేకానంద మాట్లాడుతూ విఆర్‌ఎ లకు పేస్కేలు అమలు చేయాలన్నారు. నామినీలను విఆర్‌ఎలుగా నియమించాలన్నారు. అర్హులైన వారికి డ్రైవర్లుగా,అటెండర్ల గా, వాచ్ మెన్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రాజాబాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి సాల్మన్, పవన్, వేణు, సుందరరావు, నరసింహారావు, స్వాములు పాల్గొన్నారు.

ఎఫ్‌ఎల్‌ఎన్ కిట్లు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎఫ్‌ఎల్‌ఎన్, టిఎఆర్‌ఎల్ కిట్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. వెంకట్రావు, సిహెచ్. ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌ఎల్‌ఎన్, టిఎఆర్‌ఎల్ కిట్లు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 765 ఎయిడెడ్ పాఠశాలలు పనిచేస్తున్నట్లు ప్రకాశం జిల్లాలో 135 ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఆ పాఠశాలల్లో 5000 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఒకటి రెండు తరగతుల విద్యార్థులకు ఎఫ్‌ఎల్‌ఎన్ కిట్లు, మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు టిఎఆర్‌ఎల్ కిట్లు ఇవ్వాలన్నారు. నవంబర్ 10లోపు ఎయిడెడ్ పాఠశాలలకు కిట్లు సరఫరా చేయాలని, లేకపోతే నవంబర్ 14 బాలల దినోత్సవం రోజు సర్వ శిక్ష అభియాన్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ, తతీయ సంవత్సరం విద్యార్థినిలకు యవ్వన దశలో సంక్రమించే వ్యాధులపై సోమవారం అవగాహన కల్పించారు. ఒంగోలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సంయుక్తంగా సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ మెన్సురల్ సిండ్రోమ్, పోలి సిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ (పిసిఒసి), సర్వైకల్ కేన్సర్ లాంటి సమస్యలపై అవగాహన కల్పించారు. వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ డాక్టర్ కె.ప్రతాప్, వి.శ్రీలక్ష్మి, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు వేగవంతంగా పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అర్జీదారుడు సంతప్తిచెందేలా వారి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్‌ఎస్) కార్యక్రమంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజాబాబు, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, జిల్లా రెవెన్యు అధికారి బి. చిన ఓబులేసు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ బియాండ్ ఎస్‌ఎల్‌ఎ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను పిపిటిఎస్ వెబ్ సైట్ లో ప్రతి రోజు అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, వరకుమార్, పార్ధసారధి, జాన్సన్, విజయజ్యోతి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

అర్జీలు చట్టపరిధిలో పరిశీలించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మానవీయ కోణంతో వ్యవహరిస్తూ అర్జీలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఎస్‌పి బి.ఉమామహేశ్వర్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీ దారులతో ఎస్‌పి ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అర్జీలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. సుమారు 80 సంవత్సరాల వయస్సు కలిగిన భట్టిప్రోలుకు చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి బత్తుల సుబ్బారావు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చాడు. అతను నడవలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి గురించి సిబ్బంది ద్వారా తెలుసుకున్న ఎస్‌పి వద్ధుడి వద్దకు వచ్చి అతడితో ఆప్యాయంగా మాట్లాడారు. ఆయన సమస్యను గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధుడి సమస్యను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్‌పి ఆదేశించారు. అత్తారింటి వేధింపులు, భూవివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం మొత్తం 65 మంది అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ డిఎస్‌పి పి.జగదీష్ నాయక్, పిజిఆర్‌ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ యు.శ్రీనివాసులు పాల్గొన్నారు.

అర్జీదారుడితో మాట్లాడుతున్న ఎస్‌పి ఉమామహేశ్వర్

25న నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఎపి మెగా డిఎస్‌సి-2025 , జోన్-3 పరిధిలోని వివిధ సబ్జెక్టులలో పీజీటీ / టీజీటీ లుగా ఎంపికైన ఉమ్మడి ప్రకాశం జిల్లా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ సోమవారం తెలిపారు. ఈనెల 25న అమరావతిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అంద జేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లందరూ 24న సాయంత్రం 4.00 గంటలకు తమకు కేటాయించిన కేంద్రాలలో రిపోర్ట్ చేయాలన్నారురిపోర్ట్ చేసిన అభ్యర్థులకు ప్రత్యేక ఐడీ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ ఐడీ కార్డుల ఆధారంగా వారు అమరావతిలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి అభ్యర్థి తోడుగా ఓ కుటుంబ సభ్యునికి కూడా ఐడీ కార్డు జారీ చేస్తారని తెలిపారు. అభ్యర్థులు తమ ఫొటోతో పాటు కుటుంబ సభ్యుడిపాస్‌పోర్ట్ సైజు ఫొటో తప్పనిసరిగా తీసుకు రావాలన్నారు. అభ్యర్థులు వారికి కేటాయించిన కేంద్రాలలో సకాలంలో రిపోర్ట్ చేయాలన్నారు.

24న ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 24న పలు కార్యక్రమాలలో పాల్గొన నున్నారు. ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు ఒంగోలులో స్తానికంగా జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. మధ్యాహ్నం 2గంటలకు తనకార్యాలయంలోప్రజలకు అందుబాటులో ఉంటారు.

24న ఉద్యోగ మేళా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కె.రమాదేవి తెలిపారు. జిల్లా ఉపాధి కార్యాలయం, ఒంగోలు మరియు డాన్ బోస్కోదిశ సంయుక్తంగా ఈ నెల 24న ఉదయం 10 గంటలకు, డాన్ బాస్కో ఐటిఐ కళాశాలలో ఈ ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు ఈ జామ్‌లో పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు. టెన్త్, ఐటిఐ, ఇంటర్మీడియేట్, డిప్లమో, ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.10,000 నుంచి రూ.40,000 జీతం లభిస్తుందన్నారు. జిల్లాలోని 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు అర్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. పూర్తి వివరాలకు ఆఫీస్ సమయాల్లో 7981172216, 08592-281776 నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మానవత సేవ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలోని వద్ధులకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ వద్ధాశ్రమంలోని వయోవద్ధులకు దుస్తులు అందజేసినట్లు తెలిపారు. పేదలకు మానవతా సేవా సంస్థ అండగా నిలుస్తుందన్నారు. కొమ్మి కష్ణయ్య, కొమ్మి రమణయ్య ఆర్థిక సాయంతోవృద్ధులకు దుస్తులు అందజేశారు.

కలెక్టర్‌కు సత్కారం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ పి.రాజాబాబును జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి ఘనంగా సత్కరించారు. జిల్లాలో ఆయా వర్గాల సమస్యలపై కలెక్టర్‌తో వారు చర్చించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో యనమద్ది వెంకటేశ్వర్లు, పొన్నరసు సునీత, పల్లె మణిందర్ దేవ్, మొలతోటి గురవయ్య, కత్తి అనోజీ రావు ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న శక్తి ఎస్ఐ హరిబాబు

మహిళలకు అండగా శక్తి యాప్

ప్రజాశక్తి - చీరాల

ఆపదలో ఉన్న విద్యార్థినిలు, మహిళలకు శక్తి యాప్ ఎంతో ధైర్యాన్ని ఇస్తూ రక్షణగా నిలుస్తుందని శక్తి బృందం ఎస్ఐ హరిబాబు అన్నారు. ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డిఎస్పి మోయిన్ ఆధ్వర్యంలో శక్తి బృందం ప్రత్యేక అవగాహన కల్పించారు. మండలంలోని స్వర్ణ రోడ్డులోని శ్రీ సత్య సాయి స్కూలులో ఏర్పాటు చేసిన సదస్సులో ఎఎస్ఐ శివకుమారి, కానిస్టేబుల్ కె సుబ్బారావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ శక్తి యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణ సహాయం పొందవచ్చని చెప్పారు. ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టడంలో ఈ యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహాచార్యులు, డైరెక్టర్ ఎస్ సరళ పాల్గొన్నారు.

కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

డిజిటల్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని 8వ సచివాలయంలో పాత రేషన్ కార్డులకు బదులు కొత్తగా డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు చుండూరి మురళి సుధాకరరావు, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంకం నాగరాజు, 16వ వార్డు ఇంచార్జ్ యర్రాకుల వీరాంజనేయులు (బుజ్జి), సచివాలయ సెక్రటరీ మౌనిక, విఆర్ఓ విజయ, శివాజీ పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న డిప్యూటీ ఎంపిడిఓ కెజిఎ శ్రీనివాసన్

తడి, పొడి చెత్త వేరుగా సేకరించాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా ఉంచి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందజేసేలా సిఆర్పిలు గృహిణులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపిడిఓ కెజిఎ శ్రీనివాసన్ సూచించారు. స్థానిక సంపద తయారీ కేంద్రం వద్ద సిఆర్పిలకు సోమవారం శిక్షణ నిర్వహించారు. శిక్షణకు హాజరైన చెరుకుపల్లి, నగరం, భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాలకు చెందిన సిఆర్‌సిలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సిఆర్పిలు తమకు కేటాయించిన గృహాలకు వెళ్లి అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి రోజు 50 కుటుంబాలకు వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను వేరుగా ఉంచి పంచాయతీ సిబ్బందికి అందించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి వెయ్యి కుటుంబాలకు ఒక సిఆర్పిని కేటాయించామని తెలిపారు. కార్యక్రమంలో చెరుకుపల్లి కార్యదర్శి మల్లికార్జున్ పాల్గొన్నారు.

బాలా త్రిపురసుందరిగా అమ్మవారు

ప్రజాశక్తి - పర్చూరు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. ఆలయ అర్చకులు పవన్ కుమార్, హర్షవర్ధనాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాద వినియోగించారు. ఆలయ అధ్యక్షులు కాళంగి ప్రసాదు, తెల్లాకుల జగన్మోహన్రావు, కొత్తూరు వీరాంజనేయులు, ఊటుకూరి నిర్మల పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాష్ట్ర స్థాయిలో టాప్‌లో ఉండాలి

- ప్రతిరోజూ కలెక్టరేట్ నుంచి పర్యవేక్షణ
- ఈ ఆఫీసు ద్వారానే ఫైల్స్ కలెక్టర్‌కు పంపాలి
- 26, 27తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- ప్రజలు ఇబ్బంది పడకూడదు
- కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర అభివృద్ధిలో జిల్లా టాప్ త్రిలో ఉండేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్డీఓ ఎన్ రామలక్ష్మి, డిఎస్పి ఎ శ్రీనివాసరావుతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలపై ప్రతి సోమవారం 9 నుండి 10 గంటల వరకు జిల్లా, మండల అధికారులు సమస్యల అర్జీలపై తీసుకున్న చర్యలకు సంబంధించి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఫైలు ఈ ఆఫీసు ద్వారానే కలెక్టరేట్‌కు పంపాలని చెప్పారు. ఈ నెల 26, 27 తేదీల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలు ఇబ్బందులు పడకుండా, ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి పరిస్థితులు పరిశీలించుకొని వరదలు ఎదుర్కొవడానికి సిద్ధంగా వుండలని అన్నారు. అవసరమైన చోట్ల బోట్స్, గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులకు కలెక్టరేట్ నుండి చెప్పే పనిని 24 గంటల్లో పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో పారిశుద్ధ్యంపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. కొబ్బరి బొండాల చిప్పలు, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసి దిబ్బలు ఉన్నాయని, వాటిని తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు పంచాయతీ కార్యదర్శులు చూడాలని డిపిఓను ఆదేశించారు. స్వచ్చంద్ర, స్వర్ణాంధ్ర అవార్డులు ప్రభుత్వం ప్రకటిస్తుందని తెలిపారు. వర్షాల సమయంలో జ్వరాలు రావడం జరుగుతుందని, దీనిపై డిఎం అండ్ హెచ్ఓ, డిసిహెచ్ ఇద్దరు జిల్లాలో రోజూ పర్యటించి వైద్య అధికారులు, సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య అధికారులు, సిబ్బందితో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, అందులో కలెక్టర్‌ను యాడ్ చేయాలని అన్నారు. కలెక్టర్‌కు అర్జీ చేసుకునే వారి సమస్యల పరిష్కారంపై తీసుకునే చర్యల వివరాలను అర్జీదారులకు తెలియజేయాలని చెప్పారు. అనంతరం పెనుమూడి వారదిలో ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు. భట్టిప్రోలు మండలం ఇలేరు పల్లెపాలెం, తూర్పుపాలెం ప్రాంతంలోని కరకట్ట గతేడాది వచ్చిన వరదలకు దెబ్బతిన్న కరకట్టకు మరమ్మతులు చేపట్టిన కరకట్ట గురించి ఇరిగేషన్ ఎఇ కలెక్టరకు వివరించారు. ఇపుడు వస్తున్న వర్షాలకు మళ్ళీ కరకట్ట దెబ్బతినకుండా ముందు జాగ్రత్తగా ఏలాంటి చర్యలు తీసుకుంటారని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైన ప్రమాదం జరుగుతుందని తెలిస్తే వెంటనే పనులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని అన్నారు.

కరకట్టను పటిష్ట పరచాలి

ఓలేరులో కరకట్ట పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రతి ఏట కృష్ణా నదికి వరదలు సంభవిస్తున్న దృష్ట్యా ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యగా కరకట్ట పటిష్ట పరచాలని కలెక్టర్ వి వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ఓలేరు, తూర్పు పాలెం, పల్లెపాలెం గ్రామాల మధ్య కరకట్టను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గతేడాది కృష్ణా నదికి సంభవించిన వరదలకు ఈ గ్రామాల మధ్య కరకట్ట బలహీనంగా ఉండి పొర్లిపోయే పరిస్థితులు రావడంతో గ్రామస్తులు స్వచ్ఛందంగా కలసి మట్టి కట్టను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఏడాది ముందస్తుగా పల్లపు ప్రాంతాల్లో కరకట్టపై ఇసుక గోతాలు నింపి సిద్ధం చేసినట్లు నీటిపారుదల అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈనెల 26, 27 తేదీల్లో అధిక వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తున్న దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఆయన వెంట రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి, డీఎస్పీ శ్రీనివాసరావు ఉన్నారు.

కొల్లూరు : కృష్ణ నది వరద ప్రవాహం దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తగా రావిలంక గ్రామాన్ని తహశీల్దార్ బి వెంకటేశ్వర్లు, ఎస్ఐ జానకి అమరవర్ధన్ సందర్శించారు. వరద వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామస్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ప్రజలకు ఇబ్బంది లేకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు బోట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న తహశీల్దారు బి వెంకటేశ్వర్లు

ప్రైవేట్ వైద్యశాలలు తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ఓ

ప్రైవేటు వైద్యశాలలో పరిశీలన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

నూతనంగా ఎఆర్‌టి లెవెల్ వన్‌కు దరఖాస్తు చేసుకున్న ప్రైవేట్ ఆస్పత్రులను వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారిని డాక్టర్ విజయమ్మ సోమవారం తనిఖీ చేశారు. మండలంలోని గుళ్ళపల్లిలో శ్రీ లక్ష్మి నారాయణ హాస్పిటల్, శ్రీ రామచంద్ర నర్సింగ్ హొంను జిల్లా తనిఖీ బృంధం పరిశీలించారు. కార్యక్రమంలో గైనకాలాజిస్ట్ డాక్టర్ శాంతి వైష్ణవి, పాథలాజిస్ట్ డాక్టర్ రాజేష్, రేడియోలజిస్ట్ డాక్టర్ పి దినేష్, సోసియాలజీస్ట్ డాక్టర్ రమేష్, ఎన్జీఓ పి ప్రసాదరావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మరియమ్మ పాల్గొన్నారు.

ఉల్లి పాయల అమ్మకాలు ప్రారంభిస్తున్న ఎఎంసి చైర్మన్

ఎఎంసి ద్వారా 'ఉల్లి' అమ్మకాలు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యాడ్ ద్వారా పేద ప్రజలకు ఉల్లి అమ్మకాలు చేస్తున్నట్లు ఎఎంసి చైర్మన్ వెంకట్రావు తెలిపారు. స్థానిక బొమ్మల సెంటర్లో ప్రజలకు ఉల్లి విక్రయాలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లి పండించిన రైతులకు మార్కెట్లో సరైన ధర లేనందున ఉల్లి రైతులను ఆదుకోవాలనే ఉదేశంతో ప్రభుత్వమే కొనుగోలు చేసినట్లు చెప్పారు. శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సహకారంతో పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువైన ఉల్లిపాయలను ఎఎంసి ద్వారా కేజీ రూ.11 అందిస్తుందని తెలిపారు. మార్కెట్‌లో ధరలు పెరగడంతోపాటు ఉల్లి రైతుల వద్ద నిల్వ ఉన్న ఉల్లి పంటను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉల్లి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని, ఆందోళన అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో ఎపి స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, కూరపాటి జగన్, సమీర్, ఖాజావలి, లంక లక్ష్మణ్ పాల్గొన్నారు.

పోషకాహారం ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి - పంగులూరు

పోషకాహారం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చని సిడిపిఓ ఎం ఎలిజిబెత్ రాణి అన్నారు. మండలంలోని ముప్పవరం అంగన్వాడీ కేంద్రంలో పోషణ కార్యక్రమం నిర్వహించారు. తల్లులు, గర్భవతులు, బాలింతలు మొదటి నుండి పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని చెప్పారు. పుష్టికరమైన ఆహారం తీసుకోవడం వలన బిడ్డలు ఆరోగ్యంగా పడతారని చెప్పారు. రాగులు, జొన్నలు, సజ్జలు వంటి వాటిని ఆహారంలో తీసుకో వాలని చెప్పారు. ముప్ప వరం సెక్టర్ సూపర్వైజర్ ఎన్ పద్మజా మాట్లాడుతూ ప్రతి బిడ్డకు ఏడవ నెల నుండి పుష్టికరమైన ఆహారం ఇవ్వాలని అన్నారు. తల్లిపాలతో పాటు రాగి జావ వంటి దార్థాలు బిడ్డలకు ఇవ్వటం ద్వారా మంచి శక్తి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఐ శ్రీలక్ష్మి, వి శ్యామల, పి సుధారాణి, టి ప్రసన్న కుమారి, సుజాత, అనిత, ఎఎన్ఎం రామంజ మ్మ, ఆయాలు సిహెచ్ ఆమని, సిహెచ్ ప్రసన్నలక్ష్మి, ఆశాలు బి గాంధీ, కె తేజశ్రీ, సిహెచ్ ఏసుమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పంగులూరు సిడిపిఓ ఎలిజిబెత్ రాణి

సంతమాగులూరు : మండలంలోని రామిరెడ్డిపాలెంలో పోషణ మాసోత్సవం సిడిపిఓ డి సుధ ఆదేశాల మేరకు సూపర్ వైజర్ జి ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించారు.

యద్దనపూడి : ప్రతిరోజు పిల్లలను అంగనవాడీ కేంద్రాలకు పంపాలని, పౌష్టికాహారం తీసుకోవాలని అంగనవవాడీ సూపర్వైజర్ సిహెచ్ సుజాత చెప్పారు. పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. పిల్లల్లో మానసిక, శారీరక అభివృద్ధి కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు ఆర్ హేమలత, కె విజయలక్ష్మి, ఎన్ దేవరాణి, సిహెచ్ జోత్స్న పాల్గొన్నారు.

హెచ్‌ఎం పద్మావతి సేవలు స్ఫూర్తిదాయకం

ఉద్యోగ విరమణ సభలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, వీరాంజనేయస్వామి

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ప్రకాశం బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డోలా సువర్ణ పద్మావతి ఉద్యోగ విరమణ సన్మాన సభ సోమవారం నిర్వహించారు. సభకు ఎంఇఒ కెవి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ హెచ్‌ఎం సువర్ణ పద్మావతి నిబద్ధత, పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన కృషిని ప్రశంసించారు. ఆమె రిటైర్మెంట్ కానుకగా 305మంది విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేశారు. మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి పద్మావతి ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ధైర్యంతో తన ఉద్యోగ జీవితాన్ని నిజాయితీ, నిబద్ధతతో ఎటువంటి మచ్చ లేకుండా కొనసాగించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 305 మంది, గురకాయపాలెం పాఠశాల

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

విద్యార్థులు 95మందికి సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఇఒ అతోట కిరణ్ కుమార్, చీరాల డిప్యూటీ డిఇఒ ధర్మవరపు గంగాధరరావు, కౌన్సిలర్ సుభాషిణి, వెంకట సాంబశివరావు, పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరమ్మ, ఒంగోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణి, ప్రకాశం జిల్లా డిసిఈబి సెక్రటరీ మర్రి శ్రీనివాసరావు, టిఎన్‌యుఎస్ నాయకులు మన్నెం శ్రీనివాస్, హెచ్‌ఎంల సంఘం నాయకులు, యద్దనపూడి ఎంఇఒ చిలుకూరి గోపి, యు వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ 36ఏళ్ల సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన సువర్ణ పద్మావతి 16ఏళ్లు జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా, 20ఏళ్లుగా హెచ్‌ఎంగా కొండేపి, ఉలవపాడు, అద్దంకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేశారని అన్నారు. ఎక్కడ పని చేసినా ఆ పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. 3సార్లు ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్నారని అన్నారు. అవార్డులు తీసుకోవడం కన్నా విద్యార్థుల మనసుల్లో ఉన్నత స్థానం సంపాదించుకోవడమే గొప్పని భావిస్తారు.

మాట్లాడుతున్న మార్టూరు ఎడిఎ సుదర్శన్

సేంద్రీయ ఎరువులు వాడాలి

ప్రజాశక్తి - మార్టూరు

నూతన వ్యవసాయ సాగు శాస్త్రీయ పద్ధతులు, ఎరువుల వాడకం, సేంద్రియ వ్యవసాయంపై ఆత్మ సౌజన్యంతో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కిసాన్ గోష్టి కార్యక్రమం మార్కెట్ యార్డులో సోమవారం నిర్వహించారు. ఎడిఎ సుదర్శన్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కృషి విజ్ఞాన ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ జి రమేష్ మాట్లాడారు. ఖరీఫ్‌లో సోయా చిక్కుడు వేసుకోవాలని అన్నారు. 90 రోజుల్లో పంట చేతికి వస్తుందని తెలిపారు. అదే భూమిలో శనగ వేసుకోవాలని తెలిపారు. పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు మాట్లాడుతూ గత మూడేళ్లుగా రైతులు నష్టపోయారని, రైతులకు అవసరమైన జింకు, జిప్సం గత నాలుగేళ్ల నుంచి రాలేదని అన్నారు. ఆత్మ డిప్యూటీ ఎడి విజయ నిర్మల, ఉద్యానవన శాఖ హెచ్ ఓ హనుమంత నాయక్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలని, ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో లాం శాస్త్రవేత్త డాక్టర్ ఉమాదేవి, ఎఒ ఆర్ లావణ్య, పశువుల డాక్టర్ మాధవి లత, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శ,లు పాలెపు సాంబశివరావు, వీరవల్లి కృష్ణమూర్తి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి సహజ సిద్ధ ఎరువులు, పురుగు మందులుతో పండించిన కూరగాయల స్టాల్ సోమవారం ఏర్పాటు చేసి అమ్మారు. ఈ సందర్భంగా ఎపిఎం వెంకట్రావు మాట్లాడారు. మంచి ఆరోగ్యం కావాలంటే రాసాయానికి ఎరువులు, పురుగు మందులతో పండించిన కూరగాయలు కాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసిన ఎరువులు, పురుగు మందులతో పండించిన ఆహార ఉతప్పత్తులతో పండించుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మాస్టర్ ట్రైనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లోని ప్రజలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో వెలుగు సిసిలు రవి కుమార్, పవన్ రామ్, రవి బాబు, యూనిట్ ఇంచార్జిలు వెంకట రత్నం, మంజుల, అరుణ, కోమలి, రామాంజమ్మ, రాధ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : పంట నమోదు వేగవంతం చేయాలని, కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డుల మంజూరు వేగ వంతం చేయాలని తహశీల్దారు సిహెచ్ పద్మావతి వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక తహశీల్దారు సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఎఒ ఎండి ఫారూఖ్ మాట్లాడారు. పంట సాగు, పంట నమోదు, ఇకేవైసి గురించి వివరించారు. ఈ పంట నమోదు తోపాటు కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎఇఒ రామకృష్ణ, ప్రియాంక, ప్రేమ కుమార్ పాల్గొన్నారు.

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సైకిళ్ల పంపిణీ

- అద్దంకి పరిధిలో 2వేల సైకిళ్లు పంపిణీ
- ప్రయాణంలో తల్లి, దండ్రులు జాగ్రత్తలు చెప్పాలి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

విద్యార్థులు దూరాభారంతో రవాణా సౌకర్యాలు లేక పోవడంతో చదువుకు దూరం కాకూడదనే నియోజక వర్గంలోని విద్యార్థులకు సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డిబి వీరాంజనేయ స్వామితో కలిపి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. బస్సుల కోసం నిరీక్షించడం, తల్లిదండ్రులు స్కూళ్ల వద్దకు వచ్చి వదిలి వెళ్లడం వంటి ఇబ్బందులు ఇకపై ఉండవని అన్నారు. సైకిల్ తొక్కితే ఆరోగ్యానికి మంచిది అన్నారు. 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు 10 వేల మందికి ఉచితంగా సైకిళ్లు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అన్ని పనులూ ప్రభుత్వాలు చేయలేవని అన్నారు. సీఎస్ఆర్ నిధులు, స్వచ్ఛంధ సంస్థలు, స్నేహితులు, దాతల సహాయంతో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రూ.4.50 కోట్ల సిఎస్ఆర్ నిధులతో ఇప్పటి వరకు 15 భవనాలు నిర్మించినట్లు తెలిపారు. నెడ్ క్యాప్ సహకారంతో రూ.వెయ్యి కోట్లతో 2వేల సైకిళ్లను విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, వికలాంగులకు ట్రైస్కూటర్ల పంపిణీతో వారంతా సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో పాటు స్మార్ట్ రేషన్ కార్డ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఆదమరిస్తే.. అంతే సంగతులు

- గుంతలమయం, రాళ్ళ భయం
- దారుణంగా పేరాల, వాడరేవు రహదారి
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- వర్షాలు కురిస్తే తప్పని మరిన్ని కష్టాలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల నుండి వాడరేవు రహదారి, పేరాల బాలాజీ ఫంక్షన్ హాల్ రహదారి అధ్వానంగా తయారైంది. దారి పొడవునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో రాకపోకలు సాగించే ప్రజలు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రహదారి అంతంత మాత్రంగా ఉంటే దీనికితోడు దెబ్బతిన్న రహదారిపై రాళ్లు తేలి ఉండటంతో నడవ లేని పరిస్థితి నెలకొంది. గత మూడేళ్లపై బడి ఈ రహదారి రోజు రోజుకి కృంగిపోతూ గుంతలు పెరిగిపోతున్నాయి. అధికారులు మాత్రం ఆ గుంతల పైన నడుస్తున్నారు. కానీ వాటికి మరమ్మత్తులు చేసే ప్రయత్నాలు చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అనిపిస్తుంది. అయితే సంబంధిత అధికారులు ఎవరికి పట్టీ పట్టనట్లు ఉండడంతో నూతన రహదారి తర్వాత కనీసం ఉన్న రోడ్డుకు మరమ్మతులు కూడా చేపట్టలేదు. గుంటూరు, చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ వంటి దూర ప్రాంతాల నుండి వాడరేవు తీరప్రాంతానికి వచ్చే పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు, కళాశాల బస్సులు, ప్రభుత్వ వాహనాలన్ని ఇదే గుంతల మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే వర్షం కురిసిన సమయంలో ఆ రహదారిలో ప్రయాణించాలంటే నరకమేనని ప్రజలు చెబుతున్నారు. రహదారిపై ఉన్న గోతుల్లో నీరు చేరడంతో ఎక్కడ అడుగు వేస్తే ఏం ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ద్విచక్ర వాహ నదారుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఆ మార్గంలో ప్రయాణిస్తూ కొందరు ప్రమాదానికి గురయ్యారని ఆ ప్రాంత వాసులు చెబుతున్నారు. చీకటి పడితే ఈ రహదారి గుండా ప్రయాణం నరకాన్ని తలపిస్తోందని స్థానికులు చెబుతున్నారు.

ప్రమాద భరితంగా వాడరేవు రోడ్డు

అధికారులు పట్టించుకోవడం లేదు

విఆర్ఎస్ కళాశాల నుండి వాడరేవు రహదారి వరకు రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలతో ప్రయాణికులకు నరకం తలపిస్తోందని ఆ ప్రాంత వాసి దుర్గారావు అన్నారు. రహదారి అధ్వాన స్థితి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నప్పటికీ అధికారులెవరూ పట్టించుకోవటం లేదని అన్నారు. రోడ్లు మరమ్మత్తులు చేయించి అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలు రోడ్డు ప్రమాద బారీన పడకుండా కాపాడాలని కోరారు.

రోడ్డు మరమ్మతులు చేయించాలి

పేరాల సెంటర్ నుండి హాయ్ రెస్టారెంట్ బైపాస్ రోడ్డు వరకు రోడ్డు మరమ్మతులు చేయించాలని పేరాల నివాసి డ్రైవర్ పున్నారావు కోరారు. వర్షం పడినప్పుడు రోడ్లపై గుంతల్లో నీరు ఉండటం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

డెయిరీ ఉత్పత్తులు ప్రదర్శిస్తున్న వాక లక్ష్మణ ప్రసాద్

డెయిరీ ఉత్పత్తులతో ఆరోగ్యం

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజల ఆరోగ్య అవసరాలు దృష్టిలో పెట్టుకొని సంఘం డైరీ ఆధ్వర్యంలో వివిధ ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు సంఘం డైరీ నియోజకవర్గం డీలర్ వాక లక్ష్మణ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో సంఘం డైరీ ఉత్పత్తులు సోమవారం ప్రదర్శించారు. సంగం డైరీ కేవలం పాలు, పెరుగు మాత్రమే కాకుండా చిన్నారులు, పెద్దలు విరివిగా వాడే అనేక రకాల నాణ్యమైన స్వీట్లు తయారు చేసి అందిస్తుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పెద్ద వయసు వారిని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యంతో పాటు బలాన్ని చేకూర్చే షుగర్ ఫ్రీ స్వీట్లు తయారు చేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు.

సూరమ్మ చిత్రపటం వద్ద వాళులర్పిస్తున్న అశోక్ బాబు

సూరమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని కోనేటిపురంకు చెందిన వైసిపి మండల మాజీ కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు మృతమూర్తి మోర్ల సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె సంతాప కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అశోక్ బాబు వెంట వైసిపి కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, సయ్యద్ సిరాజుద్దీన్, జల్లి జోషికాంత్, జంగం వాసు, మోర్ల సత్యనారాయణ, రావు చంద్రశేఖరరావు ఉన్నారు.

రక్తదానం శిబిరాన్ని ప్రారంభిస్తున్న శివప్రసాద్

ఆరోగ్యంతోనే మెరుగైన సమాజం

ప్రజాశక్తి - రేపల్లె

ఆరోగ్యకరమైన మహిళలతోనే మెరుగైన సమాజం సాధ్యమని మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, ప్రసాద్, వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పృథ్వి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యద్దనపూడి డాక్టర్ శ్రీహర్ష

యద్దనపూడి : మండలంలోని పూనూరులో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ నిర్వహించారు. డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ మహిళలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. హెూమియో డాక్టర్ అంజమ్మ, సిహెచ్ఒ చంద్రశేఖర్, ఎంఎస్ నాగేశ్వరరావు, సునంద, సెక్రెటరీ భాగ్యరాజ్, కోటేశ్వరావు, బోయపాటి సబ్బయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డిజిటల్ అరెస్ట్ లేదు
- వీడియో కాల్స్‌కు స్పందించొద్దు
- ఎస్‌పి ఉమామహేశ్వర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

డిజిటల్ అరెస్ట్ అనేది లేదని, డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లవీడియో కాల్స్ చేసేస్పందించవద్దని ఎస్‌పి బి. ఉమామహేశ్వర్ తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తం చేయడమే లక్ష్యంగా ఎస్‌పి సైబర్ నేరాల పై ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందుకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, సైబర్ నేరాలు కూడా అంతే వేగంతో పెరుగుతున్నాయని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగి, ఇంటర్నెట్ ప్రతి ఇంట్లోకి ప్రవేశించడంతో సైబర్ నేరగాళ్లు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ఆ మోసాలకు బలికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటీవల చీరాలలో ఓ విశ్రాంతి ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయభ్రాంతులకు గురిచేసి అతని వద్ద నుంచి సుమారు రూ.1.10 కోట్ల నగదును సైబర్ నేరగాళ్లుదోచుకున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తెచ్చేందుకు ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఎవరైనా సైబర్ మోసగాళ్ల బారీన పడితే వెంటనే 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. సమీప పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

ఉపాధి పనులు చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో జాతీయ ఉపాధి హామీ చట్టం పనులను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు, జిఎస్‌డబ్ల్యూఎస్ సేవలు, స్వామిత్వ, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉపాధి హామీ పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలో అవసరం మేర ఇంకుడు గుంతలు మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ ద్వారా క్రింద వర్మీ కంపోస్ట్ యార్డులు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలలో ఉపాధి హామీ పనులు చేపట్టాలని అధికారులకు చెప్పారు. స్వామిత్వ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మనమిత్ర క్యాంపు, ఆధార్ సీడింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. కర్లపాలెం మండల పరిషత్ అభివద్ధి అధికారి అభివృద్ధి పనుల అమలులో వెనుకబడి ఉన్నారని పద్ధతి మార్చుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిఎస్‌బ్ల్యూఎస్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రియాజ్

ఎస్‌పిని కలిసిన ఒడా ఛైర్మన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజును జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎస్‌పిని రవి శంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చిట్టెం ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

అధికారులు పారదర్శకంగా పనియాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా యంత్రాంగం పరిపాలనలో పారదర్శకంగా, నాణ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరం నుంచి పిజిఆర్ఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో అన్ని విభాగాలలో ఇతర జిల్లాల కంటే ర్యాంకింగ్‌లో బాపట్ల జిల్లాను మొదటి మూడు వరసల్లో ఉండే విధంగా సిబ్బంది పని చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి పోటీ తత్వంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్‌కు వచ్చే ప్రతి సమస్యను పారదర్శకతతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని చెప్పారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి నివేదికల విభాగాలను మండల,శాఖల, అధికారుల వారీగా తయారుచేసి అందజేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ఏమైనా సమస్యలు ఏర్పడితే వాటి వాటిని తెలుసుకుని సత్వర పరిష్కార చర్యల కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆర్‌డిఒకు సూచించారు. ఈ కమాండ్ కంట్రోల్ డిఆర్ఒ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

కంట్రోల్ రూమ్‌లో ప్రతి శాఖకు సంబంధించిన ఓ ఉద్యోగి ఉండాలన్నారు. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రెండు టీవీలను ఏర్పాటు చేసి న్యూస్ చానల్స్‌లో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసి సమస్యల సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి నాగిరెడ్డి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జున రావు, పిజిఆర్ఎస్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి నాయకులు

గురజాడ అప్పారావు జయంతి

జాశక్తి - ఒంగోలు సిటీ

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహాకవి గురజాడ అప్పారావు జయంతి స్థానిక సాయిరాం బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్. జయప్రకాష్ మాట్లాడుతూ గురజాడ సమాజ సంస్కరణలపై చూపిన పోరాటం, ఆయన రచనలు నేటికీ ప్రాసంగికత కలిగినవని గుర్తుచేశారు. గురజాడ జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. జెవివి నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌టి. వెంకటేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 12 వరకు దేశభక్తి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తత్వం, పాటలు, నత్య పోటీలు నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాఘువ, సీనియర్ లెక్చరర్లు ఫణింద్ర, అంజిరెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌కు పూల మొక్క అందజేస్తున్న ఎస్‌పి

డిప్యూటీ సిఎంను కలిసిన బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్‌ను ఆ పార్టీ నాయకులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని రాష్ట్ర సచివాలయం డిప్యూటీ సిఎం ఛాంబర్‌లో సోమవారం ఉప ముఖ్యమంత్రిని బాలినేని శ్రీనివాస రెడ్డి సోమవారం కలిపి పూల మొక్క అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటీ సిఎం రాష్ట్ర, ప్రకాశం జిల్లా రాజకీయాలపై బాలినేనితో చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ త్వరలో బాలినేని శ్రీనివాస రెడ్డిని ఉన్నత స్థానంలో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా జనసేన పార్టీ ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్రబాబు యాదవ్ మాట్లాడుతూ డిప్యూటీ సిఎం ఇచ్చిన హామీ ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, బాలినేని శ్రీనివాస రెడ్డి అభిమానులకు ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్‌ను యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి కూడా మర్యాద పూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌కు పూల మొక్క అందజేస్తున్న ఎస్‌పి

కలెక్టర్‌ను కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ పి.రాజాబాబును ఎస్‌పి వి.హర్షవర్దన్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో సోమవారం కలిపి మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇద్దరు జిల్లాలోని పరిస్థితులపై చర్చించుకున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

ఈనెల 29న విశ్వ నరుడు గుర్రం జాషువా జయంతి సభ మాదిగ జన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను హోటల్ సరోవర్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి టూరిజం ఛైర్మన్ నూకసాని బాలాజీ, ప్రముఖ రచయిత ఆనందరావు మాస్టారు, మాదిగ జన సేవా సమితి కో–ఆర్డినేటర్ గద్దల వెంకటేశ్వర్లు, కమిటీ నాయకులు చావల బాల కోటయ్య, కవి కత్తి కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జన సేవా సమితి నాయకులు అమ్మయ్య మాస్టారు, అంగలకుర్తి ప్రసాద్, గద్దల నాగేశ్వర్ రావు, పందిటి వీరా స్వామి, పాలపర్తి జెడ్సన్, గూడవల్లి లాజర్, మనోరంజన్, హోటల్ సరోవర్ యజమాని కోటి రెడ్డి, బంకా చిరంజీవి గద్దల వెంకటేశ్వర్లు, చావల బాలకోటయ్య, అట్లూరి అమ్మయ్య పాల్గొన్నారు.